
అవినీతిపై అక్షర సమరం


మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 28 | ఆదివారం 1 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-


# జయలక్ష్మి మాత అనుగ్రహం ఉండాలి




- అమ్మకు మించిన దైవం లేదు
- బొమ్మ పర్తి జయలక్ష్మి పురంలో ఘనంగా జయలక్ష్మి మాత ఆరాధనోత్సవం
- వందలాదిగా తరలివచ్చిన జనం
- దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ

**అంకుశం ప్రతినిధి అనంతపురం ఫిబ్రవరి 1**

జయలక్ష్మి మాత అనుగ్రహం అమ్మ అందరిపై ఉండాలని అందరికీ మంచి జరగాలని తల్లికి మించిన దైవం లేదని అమ్మను పూజిస్తే దైవానుగ్రహం లభిస్తుందని నిత్యం మనం జన్మనిచ్చిన తల్లిని తల్లితండ్రులను పూజిస్తూ ప్రేమిస్తూ ఉండాలని మైసూరు దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు రాప్తాడు మండలం బొమ్మపర్తి జయలక్ష్మి పురం గ్రామం నందు స్వామీజీ మాతృమూర్తి జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవాలు ఘనంగా ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం స్వామీజీ జయలక్ష్మి మాత దత్తాత్రేయుడు శివునికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ ఈరోజు జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయుష్షు ఆరోగ్యం లభిస్తుందని - మిగతా2లో





# జోగి రమేష్ ఇంటికి నిప్పు..

## ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత.. వైసీపీ నేతల ఆందోళన

**(అంకుశం, అమరావతి, ఫిబ్రవరి 1):**



సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌పై నిన్న అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా నేత జోగి రమేశ్‌కు నిరసన సెగ తగిలింది. ఇబ్రహీంపట్నంలోని జోగి రమేష్ ఇంటిని ముట్టడించిన తెదేపా శ్రేణులు.. పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు జోగి ఇంటికి నిప్పంటించారు. భారీగా మోహరించిన పోలీసులు.. ఆందోళనకారులను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తు న్నారు. మైలవరం, విజయవాడ పశ్చిమ, జి.కొండూరు, ఇబ్రహీం పట్నం ప్రాంతాల నుంచి తెదేపా కార్యకర్తలు భారీగా తరలి రావడంతో ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత నెలకొంది. తెదేపా శ్రేణులు ముట్టడికి వస్తున్నాయని తెలిసి జోగి రమేష్ ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. ఆయన తండ్రి జోగి మోహనరావు, సతీమణి శకుంతల దేవి, చిన్న కుమారుడు రోహిత్ .. దాడి సమయంలో ఇంట్లోనే ఉన్నారు. దాడి సమచారం తెలుసుకుని వైకాపా శ్రేణులు కూడా అక్కడికి చేరుకున్నారు. పోలీసులు అప్రమత్తమై ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు. వైకాపా నేతలు, కార్యకర్తలు జోగి నివాసంలోకి వెళ్లగా... తెదేపా కార్యకర్తలు ఇబ్రహీంపట్నం రింగ్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. మంత్రి లోకేశ్‌కు చిప్ దెబ్బతింది. బుద్ధి తక్కువ రాజకీయాలు మానుకోవాలి. ఏడాదిన్నరలోనే రాష్ట్రాన్ని నాశనం చేశారు. తిరుపతి లడ్డూలో కల్తీ అంటూ చేసిన ప్రచారాన్ని సిట్ నిగ్గు తేల్చింది. తెదేపా నాయకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని పూజా కార్యక్రమాలు నిర్వహించా" అంటూ జోగి రమేష్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇంకా పత్రికలో రాయలేని భాషలో లోకేశ్‌ను దూషించారు. ఇబ్రహీంపట్నం ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం పూజలు నిర్వహించిన అనంతరం జోగి రమేష్ మీడియాతో మాట్లాడారు. "తెదేపా కల్తీ నాయకత్వంలో నడుస్తోంది. తిరుపతి లడ్డూ కల్తీ అన్నావు, పరకామణి కేసు అన్నావు. కల్తీ మద్యం అని కేసు పెట్టావు. కల్తీ మద్యం కేసుపై మాట్లాడుకోవడానికి చంద్రబాబు, లోకేశ్ రండి. సొంత సిట్ వేసుకొని నన్ను జైల్లో పెట్టి రాక్షసానందం పొందారు" అంటూ మాట్లాడిన విషయం తెలిసిందే .

## టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర

# టీటీడీ ఈవో ఆకస్మిక బదిలీ

**అంకుశం న్యూస్ తిరుపతి ఫిబ్రవరి 1**



తిరుమల తిరుపతి దేవస్థానంకల్తీ లడ్డు వివాదంలో కూరుకున్న తిరుమల తిరుపతి దేవస్థానముల ఇవో అనీల్ కుమార్ సింఘాల్ పై బదిలీ వేటు పడింది. జగన్ ప్రభుత్వంలోనూ అప్పట్లో ఆయనే టిటిడి ఇవోగా ఉన్నారు. ఇప్పుడు సుప్రీం కోర్టు నియమించిన సిట్ నివేదికలో అసలు ఆవులు లేవు, నెయ్యి లేదు, అంతా కాక్టెయిల్ కెమికల్స్ అని తేల్చడంతో ప్రభుత్వం చేతిలో వున్న అధికారాన్ని ఉపయోగించి ఆకస్మికంగా అనీల్ సింఘాల్ పై వేటు వేశారు. టిటిడి నూతన ఇవోగా సమర్థుడైన డైనమిక్ ఐఎఎస్ అధికారి రవిచంద్ర ముద్దాడను పూర్తి అదనపు బాధ్యతలతో నియమించారు. ఆయన ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. ఆ విధులు నిర్వహిస్తూనే టిటిడి బాధ్యతలు కూడా చేపట్టనున్నారు. రవిచంద్ర ముద్దాడ 1996 బ్యాచ్ కు చెందిన ఆంధ్రప్రదేశ్ ఐఎఎస్ క్యాడర్ అధికారి. ఉమ్మడి రాష్ట్రంలో 2003లో రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ గా అప్పట్లో సంచలనం సృష్టించారు. వివాదస్పదంగా మారి కబ్జాకు గురైన వందల కోట్ల భూమిని కాపాడి ప్రభుత్వానికి అప్పగించి గుర్తింపు పొందారు. ప్రభుత్వ విధానాల రూపకల్పనలో మేటి అధికారిగా పేరు పొందారు. నెల్లూరు, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ గా మంచి పేరు తెచ్చుకున్నారు. కోవిడ్ సమయంలో ఆరోగ్య శాఖ కార్యదర్శిగా ఆయన చేసిన సేవలు అసామాన్యం! ఎంతో సింపుల్ గా డౌన్ టు ఎర్త్ వుండే అధికారి! తనకు అప్పగించిన విధులను చిత్తశుద్ధితో నిర్వహించే సమర్థమైన అధికారి! ఏ రాజకీయ పార్టీ ప్రభుత్వ అధికారంలో వున్నా, వ్యక్తిగత పేరు కన్నా ప్రభుత్వానికి పేరు రావాలని నిజాయితీగా కష్టపడి పని చేసే అత్యుత్తమ అధికారి రవిచంద్ర ముద్దాడ.

## బడ్జెట్‌లో తెలంగాణకు

# అన్యాయం



**హైదరాబాద్**

కేంద్ర బడ్జెట్ తెలంగాణను నిరాశకు గురి చేసిందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈసారి బడ్జెట్‌లో ఆశించిన మేరకు కేటాయింపులు ఉంటాయని భావించినా.. ఈ ఏడాది కూడా అదే జరిగిందని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డితో సహా మంత్రులంతా.. ఎంపీల బృందంతో ప్రధానిని, కేంద్ర మంత్రులను అనేక సార్లు కలిశామని అయినా ప్రయో జనం లేదని విమర్శించారు. మూసీ, రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణలకు బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయని ఆశించామన్నా రు. బయోఫార్మాపై ఫోకస్ - మిగతా3లో




# కేంద్ర బడ్జెట్ వల్ల రూపాయి మరింత పతనం

## సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ

**(అంకుశం, అమరావతి, ఫిబ్రవరి 1):**

కేంద్ర బడ్జెట్ ప్రస్తుతం దేశ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి, దాని నుంచి బయటపడటానికి ఏ మాత్రం అవకాశం లేని బడ్జెట్ ఇది అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ ఆరోపించారు. బడ్జెట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక వ్యవస్థను మరింత దిగజారేలా ఈ బడ్జెట్ ఉంది. ఈ బడ్జెట్ వల్ల రూపాయి పతనం మరింత పెరిగే ప్రమాదం ఉంది. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, సంక్షోభాలు ఉన్నప్పుడు దేశాన్ని వాటి నుంచి బయటపడేయడానికి ఏ మాత్రం దిశానిర్దేశం ఈ బడ్జెట్ ఇవ్వలేదు. అందుకే ఇది దిశానిర్దేశం లేని బడ్జెట్. పెద్ద పెద్ద ప్రకటనలు చేశారేగాని, ప్రభుత్వం విధించిన కోతలు చెప్పలేదు. పౌరుల వినిమయ శక్తి పడిపోయిందని ఆర్థిక సర్వే సైతం చెపుతున్నా, బడ్జెట్ దాన్ని కనీసం పరిగణనలోకి తీసుకోలేదు. సామాజిక రంగాన్ని పద్ధతి ప్రకారం విధ్వంసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం గ్రామీణ భారతానికి ఊతం కలిగించే ఏ ఒక్క చర్య బడ్జెట్‌లో లేదు. గ్రామీణ ఉపాధికి చుక్కానిలా ఉండే ఉపాధి హామీ పథకాన్ని గత ఆర్థిక సంవత్సరంలో విచ్ఛిన్నం చేసిన ప్రభుత్వం వీబీ జీరామ్‌జీ పేరుతో కొత్త పథకాన్ని పెట్టి కూలీల - మిగతా2లో

# కొలను భారతీదేవీ అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు.

– భీష్మ ఏకాదశి సంధర్భముగా శ్రీ చండీ హోమం పూజల్లో బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

**అంకుశం ప్రతినిధి నంద్యాల ఫిబ్రవరి 1:** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శివపురం గ్రామ సమీపం, ప్రశాంత వాతావరణంలో, ప్రకృతి రమణియంగా, నల్లమల అరణ్యంలోని చారు ఘోషినీ నది ఒడ్డున భారతదేశం నామంతో శ్రీ కొలను భారతీదేవీగా, దేశం లోనే రెండవ చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవీగా నిత్య పూజలు అందుకుంటున్న అమ్మవారు ఇక్కడ ఉండడం మన ప్రాంతం అదృష్టమని బైరెడ్డి అన్నారు. మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ కొలనుభారతీ క్షేత్రంలో ప్రతి సంవత్సరము శ్రీ కొలనుభారతి అమ్మవారి దివ్య అనుగ్రహముతో పూజ్యశ్రీ సద్గురువు శ్రీ సరస్వతి నారాయణరస్వామి ఆశీస్సులతో 67వ భీష్మ ఏకాదశి కార్యక్రమం పూజ్యశ్రీ శ్రీశ్రీశ్రీ శివయోగేంద్ర సరస్వతి వారి అమృత హస్తములతో వేదపండితులు మాడుగుల నాగేంద్ర శర్మ అర్చన బృందం విశేష పూజలు ఆదివారము చతుర్దశి



శ్రీ కొలనుభారతీ క్షేత్రంలో శ్రీ చండీ హోమం పూర్ణాహుతి పూజల్లో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి

(పౌర్ణమి) రోజు శ్రీ కొలనుభారతి క్షేత్రం నందు శ్రీ భీష్మ ఏకాదశి సంధర్భముగా ఉదయం 05-00 గం.లకు అమ్మవారికి మంగళ వాయిద్యములచే మేలుకొలుపు 05-30 ని.లకు పంచామృత అభిషేకము, అలంకరణ మహానివేధన కార్యక్రమము నిర్వహించారు. 07-30గం.లకు శ్రీ లక్ష్మి గణపతి హోమము, శ్రీ చండీ హోమము (సామూహిక నవచండీ హోమము 54 జంటలచే), శ్రీ మహాసరస్వతి హోమము, అనంతరము తీర్థ ప్రసాద వితరణ చేశారు. నంద్యాల జిల్లా లోని వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు, ఆర్.యస్.యస్. విశ్వహిందూ పరిషత్, భజరంగ్దల్, సమరతీసేవ ఫౌండేషన్, వాసవీ సంఘాలు, వాసవీ మహిళా సంఘాలు, భజన సంఘాలు పాల్గొన్న 67 వ భీష్మ ఏకాదశి పూజాల్లో భాగంగా నిర్వహించిన మాఘ శుద్ధ పౌర్ణమి శుభ సందర్బంగా శ్రీ చండీ హోమం లో పాల్గొనడం అదృష్టం గా భావిస్తున్నానని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో కొత్తపల్లి టీడీపీ నాయకులు శ్రీనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, శివారెడ్డి, మూగి. తిమ్మారెడ్డి, రామచంద్రారెడ్డి, నాగశేషులు, శివపురం మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, మల్లెల పుల్లారెడ్డి, తదితరులు బైరెడ్డి వెంట పూజల్లో పాల్గొన్నారు.

# సాగుకు 'ఏఐ' సాయం

దేశ రైతులకు గుడ్ న్యూస్. 'భారత్ విస్తార్' పేరుతో ఏఐ బహుభాషా టూల్‌ను తీసుకొస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 'భారత్ విస్తార్' టూల్‌తో కేంద్ర ప్రభుత్వ అగ్రి స్టాక్ వెబ్‌సైట్లను, భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) వ్యవసాయ మార్గదర్శకాలను, అధునాతన ఏఐ సిస్టమ్‌లను అనుసంధానిస్తారు. దేశ రైతుల వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి 'భారత్ విస్తార్'లోని ఏఐ సమాచారం దోహదపడుతుందని నిర్మల తెలిపారు. పంటసాగు చేపట్టే క్రమంలో ముప్పును తగ్గించే విలువైన సలహాలను ఇది అందిస్తుందన్నారు.

తద్వారా దేశంలోని కోట్లాది మంది రైతులను ఏఐతో ఏకీకృతం చేయాలనే భారత సర్కారు విజన్ కూడా సాకారం అవుతుందన్నారు. రైతులు తమతమ ప్రాంతీయ భాషల్లోనే ఈ టూల్ ద్వారా వ్యవసాయ సూచనలను పొందొచ్చని ఆర్థిక మంత్రి చెప్పారు. పంటసాగు మెళకువలు, పంట ఉత్పాదకతను పెంచే సిఫారసులు, వాతావరణ సూచనలు, పంటల తాజా మార్కెట్ ధరలు వంటి సమాచారం మొత్తం 'భారత్ విస్తార్' టూల్‌లో ఉంటుందన్నారు. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం ప్రస్తుతం దేశంలో ఉన్న 46.1 శాతం మంది రైతులకు ఈ ఏఐ టూల్ ఉపయోగపడుతుందన్నారు.

పశుపోషణ, ఫిషరీస్, డైరీ, పౌల్ట్రీ రంగాలకు వరాలు

ఈసారి కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.1,27,290 కోట్లు కేటాయించారు.

రూ.10,466.39 కోట్లను వ్యవసాయ పరిశోధన, విద్యకు కేటాయించారు.

ఫిషరీస్ (మత్స్యకార) రంగం కోసం 500 రిజర్వాయర్లు, అమృత్ సరోవర్‌ల సమీకృత అభివృద్ధి. దేశంలోని సముద్ర తీర ప్రాంతాల మత్స్యకారులకు చేయూత. స్టార్టప్‌లు, మహిళా సంఘాలు, రైతుల ద్వారా మత్స్యకారులకు మార్కెట్ లింకేజీ ఏర్పాట్లు.

పశుపోషణ, డైరీ, పౌల్ట్రీ రంగాల్లోని పరిశ్రమల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు, ఆధునికీకరణ కోసం 'క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ పథకం' అమలు. సప్లై చైన్ వ్యవస్థలను బలోపేతం చేసుకునేందుకు డైరీ, పౌల్ట్రీ పరిశ్రమలకు చేయూత. తద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు ఏర్పాట్లు.




పలు రాష్ట్రాల్లో కొబ్బరి, చందనం (శాండల్ వుడ్), జీడిపప్పు, కొకోవా, అగార్ చెట్లు, బాదం, వాల్ నట్స్, పైన్ నట్స్ లాంటి పంటలను సాగు చేసే దిశగా రైతులకు ప్రోత్సాహం.

జీడిపప్పు, కొకోవా ప్రాసెసింగ్‌లో భారత పరిశ్రమలు స్వయం సమృద్ధిని సాధించేలా ప్రోత్సాహం. ఈ విభాగంలో 2030 నాటికి భారతీయ బ్రాండ్ల ఆవిర్భావానికి చేయూత.

### వ్యవసాయ రంగం వల్లే 7 శాతం ఆర్థిక వృద్ధి రేటు

"భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు 7 శాతానికి పెరిగిందంటే అందుకు ప్రధాన కారణం వ్యవసాయ రంగమే. మేం వ్యవసాయ రంగ వికాసానికి గతంలోనూ చాలా చర్యలను చేపట్టాం. అవి మంచి ఫలితాలను ఇచ్చాయి. లక్షలాది మంది చిన్న, సన్నకారులు జీవితాల్లో ఎదిగారు. విత్తనాలు, ఎరువులతో ముడిపడిన సప్లైలో రైతులు కొన్ని సవాళ్లను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ సాగునీరు, విద్యుత్, ఎరువులను సమర్థంగా వినియోగించుకొని భారత రైతులు పంటల ఉత్పాదకతను పెంచుతున్నారు. దేశంలో దాదాపు కోటి మంది రైతులు, 3 కోట్ల మంది చిరువ్యాపారుల జీవితాలు కొబ్బరిసాగుపై ఆధారపడి ఉన్నాయి. కొబ్బరి ఉత్పత్తిలో ప్రపంచ నంబర్ 1 స్థానంలో భారత్ ఉంది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేయడంతో పాటు చిన్న,సన్నకారు రైతులను పైకి తీసుకురావడమే వికసిత భారత్ మిషన్ లక్ష్యం" అని ఆర్థిక మంత్రి నిర్మల చెప్పారు.

### ఆ ప్రజలను, ఆ రాష్ట్రాలను మేం విస్మరించలేదు!

"మేం సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని చెబుతుంటాం. దాన్ని చేతల్లో అమలు చేసి కూడా చూపిస్తాం. దేశ వ్యవసాయ రంగంలో ఈ దిశగా చాలా పనులు చేశాం. పంటసాగు ఉత్పాదకతను రైతులు పెంచుకోవడంలో దోహదపడ్డాం. చిన్న, సన్నకారు రైతుల వ్యవసాయమూ లాభదాయకంగా మారేలా చేయగలిగాం. రైతులకు ముమ్మర శిక్షణా కార్యక్రమాలను నిర్వహించగలిగాం. దేశ వ్యవసాయ రంగ ఆదాయంలో దాదాపు 16 శాతం వాటా పశుపోషణ విభాగానిదే. అందుకే పాడిరైతులను, పాల డైరీల నిర్వాహకులను ప్రోత్సహించాలని మేం నిర్ణయించాం. ప్రత్యేకించి దేశంలోని పేద వర్గాల ప్రజలను మేం ఎన్నడూ మర్చిపోలేదు. అంతగా ఆర్థిక వనరులు లేని రాష్ట్రాలను కూడా విస్మరించలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో ఉపాధి కల్పనకు, పారిశ్రామిక వికాసానికి పెద్దపీట వేశాం. ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది" అని ఆర్థిక మంత్రి నిర్మల పేర్కొన్నారు.

# క్యాన్సర్ బాధితులకు భరోసా

దేశ ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యంగా మధుమేహం, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో బయో ఫార్మా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు భారీ ప్రణాళికను ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో బయో ఫార్మాస్యూటికల్ రంగానికి రూ.10,000 కోట్ల పెట్టుబడితో బయో ఫార్మా శక్తి కార్యక్రమాన్ని ప్రకటించారు.

ప్రపంచ స్థాయి బయోఫార్మా తయారీ కేంద్రంగా భారత్

పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రసంగంలో సీతారామన్ మాట్లాడుతూ, దేశంలో మధుమేహం, క్యాన్సర్ సహా పలు అసంక్రమిత వ్యాధుల బారిన పడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని గమనించామని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు దీర్ఘాయువు, నాణ్యమైన జీవితం అందించడంలో జీవసంబంధిత ఔషధాలు (బయోలాజికల్ మెడిసిన్స్) కీలకమని పేర్కొన్నారు. అందుకే భారతదేశాన్ని ప్రపంచ స్థాయి బయోఫార్మా తయారీ కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

### భారత్ స్థానం మరింత పటిష్టం

బయో ఫార్మా శక్తి కింద వచ్చే ఐదేళ్లలో రూ.10,000 కోట్ల వ్యయంతో సమగ్ర బయోఫార్మా ఎకోసిస్టమ్‌ను నిర్మించనున్నారు. బయోఫార్మా, బయోసిమిలర్ ఔషధాల తయారీ సామర్థ్యాలను పెంచడం, దేశీయ పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వడం, అధునాతన సాంకేతికతలను అందుబాటులోకి తేవడం ఈ పథకం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. విదేశాలపై ఆధారపడకుండా స్వదేశీ తయారీని బలోపేతం చేయడమే కాకుండా, ప్రపంచ సరఫరా చైన్‌లో భారత్ స్థానం మరింత పటిష్టం చేయాలని కేంద్రం భావిస్తోంది.



ఇందులో భాగంగా బయో ఫార్మా ఫోకస్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయనున్నారు. పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు మూడు ప్రత్యేక సంస్థలను స్థాపించనున్నారు. ఇవి కొత్త ఔషధాల అభివృద్ధి, శిక్షణ, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌లో కీలక పాత్ర పోషిస్తాయని ప్రభుత్వం తెలిపింది. క్యాన్సర్ రోగులకు ఊరట కలిగించే కీలక నిర్ణయాలను కూడా బడ్జెట్‌లో ప్రకటించారు. మొత్తం 17 క్యాన్సర్ సంబంధిత మందులు, ఔషధాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మినహాయిస్తున్నట్లు నిర్మస తెలిపారు.

### డ్రగ్ కంట్రోల్ వ్యవస్థను మరింత బలోపేతం

దీని వల్ల చికిత్స ఖర్చు తగ్గి రోగులకు తక్కువ ధరకే మందులు అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. అదనంగా ప్రత్యేక వైద్య ప్రయోజనాల కోసం ఉపయోగించే మందులపై దిగుమతి సుంకాన్ని కూడా తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. ఇది అరుదైన, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉపశమనం కలిగించే చర్యగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఔషధాల నాణ్యత, భద్రత విషయంలో రాజీ లేకుండా డ్రగ్ కంట్రోల్ వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. నిపుణులను నియమించి పర్యవేక్షణను కఠినతరం చేయడం ద్వారా నకిలీ, నాసిరకం మందుల తయారీకి అడ్డుకట్ట వేయాలని యోచిస్తోంది. బయో ఫార్మా రంగంతో పాటు వ్యూహాత్మక, భవిష్యత్ పరిశ్రమల తయారీ విస్తరణకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. నగరాల చుట్టూ ఆర్థిక మండలాలను అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. దీని ద్వారా పరిశ్రమల పెరుగుదలతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని కేంద్రం భావిస్తోంది. బడ్జెట్ ప్రారంభంలో సీతారామన్ మాట్లాడుతూ, గత 12 ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం, ఆర్థిక క్రమశిక్షణ, నిరంతర వృద్ధితో ముందుకు సాగిందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో సంస్కరణలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టడం తనకు గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. మొత్తానికి బయోఫార్మా రంగానికి ప్రకటించిన భారీ ప్రోత్సాహం దేశ ఆరోగ్య రంగానికి కొత్త దిశానిర్దేశం చేయనుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్స ఖర్చు తగ్గడం, స్వదేశీ ఔషధ తయారీ పెరగడం వల్ల ప్రజలకు ప్రత్యక్ష లాభాలు చేకూరనున్నాయి. భారత్‌ను ప్రపంచ బయో ఫార్మా కేంద్రంగా నిలబెట్టే దిశగా కీలక అడుగుగా పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## జయలక్ష్మి మాత అనుగ్రహం ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

అందరికీ మంచి జరగాలని అమ్మను ప్రార్థించానని అమ్మ శివ భక్తురాలని జయలక్ష్మి మాత అనుగ్రహం తోనే తనకు అన్నీ శక్తులు లభించాయని అన్నారుదత్త పీఠం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆధ్యాత్మిక చింతన పెంపొందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకోవాలని దైవ అనుగ్రహం పొందాలంటే నిత్యం సేవా చేస్తూ ఉండాలని ఏదో విధంగా దైవ కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు దత్తపీఠం జయలక్ష్మి పురంలో ఉచిత కంటి శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరిగిందని దత్త క్రియాయోగ తరగతులు నిర్వహించామని అందరికీ మంచి జరగాలని స్వామీజీ అన్నారు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆధ్వర్యంలో తెప్పోత్సవం రథోత్సవం జయలక్ష్మి మాతాకు నిర్వహించారు ఈ ఏడాది నుంచి ప్రతి ఏడాది ఈ కార్యక్రమాలు జయలక్ష్మి పురం లో బొమ్మ పరిధిలో తెప్పోత్సవం రథోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ప్రకటించారు జయలక్ష్మి పురంలో ఇప్పటికే వేద పాఠశాల ఇక్కడ నిర్వహిస్తున్నామని ఇంకా భవిష్యత్తులో జయలక్ష్మి పురంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని భక్తులందరూ సద్వినియోగం చేసుకొని భాగస్వాములు కావాలని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు జయలక్ష్మి మాత పూజలు అనంతరం స్వామీజీ భక్తులందరికీ దర్శనమిచ్చి ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు కుటుంబ సమేతంగా ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమా షిరిడి సాయిబాబా పాత్రధారి మచ్చ రామలింగారెడ్డిస్వామీజీని దర్శించుకున్నారు కార్యక్రమంలో మైసూర్ దత్తపీఠం ప్రతినిధులు శ్రీనాథ్ దత్త మందిరంప్రతినిధులు నారాయణ శర్మ తిరుపాల్ రెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఐదు రోజులపాటు అనంతపురం జిల్లాలో వివిధ కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు చేశారు అనంతపురం నగరంలోని అనంత వేదికను ప్రారంభించిన అనంతరం జయలక్ష్మి పురం కి చేరుకున్న స్వామీజీ భక్తులకు దర్శనమిచ్చారు ఈరోజుతో గణపతి సచ్చిదానంద స్వామీజీ కార్యక్రమాలు అనంతపురం జిల్లాలో ముగిశాయి రేపు గణపతి సచ్చిదానంద స్వామీజీ బయలుదేరి మైసూర్ కి వెళ్తారు

## కేంద్ర బడ్జెట్ వల్ల రూపాయి మరింత పతనం

-మొదటిపేజీ తరువాయి

నోటికాడ కూటిని కొట్టేసింది. అటు పట్టణ కార్మికుల హక్కులను కాలరాసేలా నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్పొరేట్లకు దాసోహమైంది. వాటిని నుంచి వెసులుబాట్లను ఈ బడ్జెట్ ఇవ్వలేకపోయింది. కార్మిక హక్కుల రక్షణ, సామాజిక భద్రత లేకుండాపోయింది. ఈ బడ్జెట్ వాటి నుంచి ఉపశమనం కల్పించలేదు. మెడికల్ టూరిజంపై దృష్టి పెట్టే బదులు ప్రభుత్వ మెరుగుదలపై దృష్టి పెడితే 130 కోట్ల మంది ప్రజలకు మంచి వైద్యం అందుతుంది. అదానీ, అంబానీలకు ఆస్తులు అప్పగించడం తప్ప చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు లేవు. ఎంఎస్ఎమ్ఈ లను కూడా విస్మరిస్తున్నారు. పరిశ్రమలకు సరైన ప్రోత్సకాలు లేనందునే స్టాక్ మార్కెట్ కుప్పకూలిందని అన్నారు.

## 'దేశ సంక్షోభంపై మోదీ సర్కార్ గుడ్డిగా వ్యవహరిస్తోంది'

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌పై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. "ఇదొక గుడ్డి బడ్జెట్. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ సంక్షోభాలు దీనికి కనిపించడం లేదు" అంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. మోదీ ప్రభుత్వానికి ఆలోచనలు అడుగంటాయని, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సవాళ్లకు ఇందులో ఒక్కటంటే ఒక్క పరిష్కారం కూడా లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా బడ్జెట్‌పై స్పందించారు. దేశంలోని దయనీయ పరిస్థితులను వివరిస్తూ ఆరు కీలక అంశాలను ప్రస్తావించారు. "దేశంలోని యువతకు ఉద్యోగాలు లేవు, తయారీ రంగం కుప్పకూలుతోంది. పెట్టుబడిదారులు భయపడి తమ నిధులను వెనక్కి తీసుకుంటున్నారు. సామాన్యుడి ఇంట్లో పొదుపు ఆవిరైపోతోంది. దేశానికి అన్నం పెట్టే రైతన్న తీవ్ర ఆవేదనలో ఉన్నాడు. ప్రపంచవ్యాప్తంగా రాబోయే ఆర్థిక ముప్పులను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించింది. దేశం తప్పుడు మార్గంలో వెళ్తున్నప్పుడు, బడ్జెట్ ద్వారా దాన్ని సరిదిద్దాలి. కానీ ఈ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది. వాస్తవాలను చూడటానికి ఇష్టపడటం లేదు. సంక్షోభంలో ఉన్న ప్రజలను ఆదుకునే చర్యలు ఇందులో శూన్యం" అని రాహుల్ విమర్శించారు.

### ఐడియాలు అయిపోయాయి: ఖర్గే

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా మోదీ ప్రభుత్వంపై సెటైర్లు వేస్తూనే, లోతైన విశ్లేషణ చేశారు. "మోదీ ప్రభుత్వానికి కొత్త ఆలోచనలు రావడం లేదు. 'మిషన్ మోడ్' అని గొప్పలు చెప్పుకునే వారు ఇప్పుడు 'ఛాలెంజ్ రూట్' లోకి వెళ్లిపోయారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ ఎక్కడా ఆగడం లేదు. రాజకీయ చిత్తశుద్ధి లేదు. కనీసం విధానపరమైన లోపాలను దాచుకోవడానికి కొత్త స్లోగన్లు కూడా ఈ బడ్జెట్‌లో లేకపోవడం విడ్డూరం" అని అన్నారు. దేశంలో పెరిగిపోతున్న అసమానతలపై ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. "దేశంలో అసమానతలు బ్రిటిష్ పరిపాలన కాలం నాటి కంటే దారుణంగా పెరిగిపో యాయి. అయినా సరే ఈ బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు, పేదలకు ఎలాంటి భరోసా ఇవ్వలేదు. వారి గురించి కనీసం ప్రస్తావన కూడా లేదు" అని అన్నారు.

### తయారీ రంగం డీలా, మేక్ ఇన్ ఇండియా ఏది?

ఆర్థిక వ్యవస్థ ఇంజిన్‌గా భావించే తయారీ రంగంపై ఖర్గే ప్రశ్నల వర్షం కురిపించారు. "తయారీ రంగం పునరుద్ధరణకు ఎలాంటి వ్యూహం లేదు. అది ఇంకా 13 శాతానికే పరిమితమైపోయింది. అసలు మీ 'మేక్ ఇన్ ఇండియా' ఏమైంది? ఎక్కడ దాక్కుంది?" అని నిలదీశారు. "యువతకు ఉపాధి కల్పించేందుకు సీరియస్ ప్లాన్ లేదు. మహిళల భాగస్వామ్యం పెంచే చర్యలు లేవు. పాత స్కిల్ డెవలప్‌మెంట్ పథకాల ఫలితాలేంటో చెప్పలేదు. ఎగుమతులు మందగించాయి. వాణిజ్య లోటు పెరిగింది. రూపాయి విలువ పతనమవుతోంది. వీటిని అడ్డుకోవడానికి మీ దగ్గర ప్లాన్ ఉందా?" అని ప్రశ్నించారు.

### సామాన్యుడికి చుక్కలు

"ద్రవ్యోల్బణం నుంచి పేదలకు, మధ్యతరగతికి ఎలాంటి ఊరట లేదు. అప్పులు పెరుగుతున్నాయి, జీతాలు పెరగడం లేదు. వినియోగదారుల డిమాండ్ పెంచేందుకు ప్రభుత్వం దగ్గర ఆలోచనే లేదు" అని అన్నారు. సామాజిక భద్రత విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఖర్గే ఆరోపించారు. "ఉపాధి హామీ పథకం స్థానంలో వచ్చిన కొత్త చట్టానికి నిధుల కేటాయింపు గురించి బడ్జెట్‌లో ఒక్క మాట కూడా లేదు. ఎందుకు?" అని ప్రశ్నించారు. "స్మార్ట్ సిటీల ఊసే లేదు. కనీసం నివసించడానికి పనికొచ్చే నగరాలైనా ఎప్పుడు చూస్తాం?" అని ఎద్దేవా చేశారు. సమాఖ్య స్ఫూర్తి దెబ్బతింటోందని ఖర్గే విమర్శించారు. ఆర్థిక సంఘం సిఫార్సులను పక్కనపెట్టి, ఆర్థిక కష్టాల్లో ఉన్న రాష్ట్రాలకు మొండిచేయి చూపారని మండిపడ్డారు.

## ఇది దిశానిర్దేశం లేని అబద్ధాల బడ్జెట్

బడ్జెట్‌పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది విజన్, మిషన్, దిశానిర్దేశంలేని బడ్జెట్ అని, పూర్తిగా అబద్ధాలతో నిండి ఉందని ఆమె మండిపడ్డారు. ఢిల్లీ పర్యటనకు బయలుదేరేముందు కోల్‌కతా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం దేశ ఆర్థికవ్యవస్థను సర్వనాశనం చేస్తోందని విమర్శించారు. ఈ బడ్జెట్‌కు ఎలాంటి లక్ష్యం లేదన్నారు. ఇది పూర్తిగా పేదలు, మహిళలు, రైతులు, యువత, సామాన్యులతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు వ్యతిరేకమైనదని మమత మండిపడ్డారు. విద్యా రంగానికి కేటాయింపులు లేవని చెప్పారు. విద్యా సబ్సిడీ, సామాజిక భద్రతా సబ్సిడీ, ఎరువుల సబ్సిడీలను తగ్గించారని అన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా అబద్ధాల కుప్ప అని విమర్శించారు.

## మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా సునేత్ర ప్రమాణం

**ముంబయి:** నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ దివంగత అధినేత అజిత్ పవార్ సతీమణి సునేత్రా పవార్ (62) శనివారం మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పదవీ స్వీకార ప్రమాణం చేశారు. ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె ఖ్యాతి గడించారు. అధికార మహాయుతి కూటమిలో భాగమైన ఎన్సీపీ శాసనసభాపక్షం ఆమెను తమ నాయకురాలిగా ఎన్నుకుని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌కు లేఖను అందించింది. దానిని గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు పంపారు. సునేత్రకు ఎక్సైజ్ శాఖ కేటాయించారు. ఆర్థిక శాఖను కేటాయించలేదు.

# అనంతలో నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు ప్రారంభం

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**- హెల్మెట్ ధరించిన వాహన చోదకులను సత్కరించిన పోలీసు అధికారులు, పెట్రోలు బంకు యజమానులు**

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 1:** అనంతపురం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది అందులో భాగంగా అనంతపురం జిల్లాలో ఈరోజు మరో నూతన కార్యక్రమానికి అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ శ్రీకారం చుట్టాడు అనంతపురం జిల్లాలో నో హెల్మెట్ నో పెట్రోల్ అనే కార్యక్రమం ప్రారంభమైంది అనంతపురం నగరంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు...జిల్లాలో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో "నో హెల్మెట్ నో పెట్రోల్" నిబంధనను అమలు చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి పెట్రోల్ వేయించుకునే ద్విచక్ర వాహన చోదకులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎం.జి. పెట్రోల్ బంక్ వద్ద హెల్మెట్ ధరించి వచ్చిన ద్విచక్ర వాహనదారులకు సిల్వర్ కాయిన్లు, రోజా పూలు అందజేసి శాలువాలతో సత్కరించారు. త్రీ టౌన్ మరియు ఫోర్త్ టౌన్ సి.ఐ లు రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ లు మరియు పెట్రోల్ బంకు యజమాని, సిబ్బంది హెల్మెట్ ధరించిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజల్లో సానుకూల స్పందన నెలకొంది. పోలీసు అధికారులు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.






# కురుబల అన్ని రంగాల్లో రాణించాలి

**- త్వరలోనే గుడి కట్ల పూజారులకు గౌరవ వేతనం**

**- విద్యతోనే కురుబల ఉన్నతి సాధ్యం :మంత్రి సవితమ్మ**


**అంకుశం ప్రతినిధి పెనుగొండ ఫిబ్రవరి 1:** కురుబల ను గుర్తించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కురుబలు అన్ని రంగాల్లో రాణించాలని విద్యతోనే అభివృద్ధి సాధ్యమని" అని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ స్పష్టం చేశారు సోమందేపల్లి మండల కేంద్రంలో కురుబల ఆరాధ్యదైవం శ్రీభక్తకనకదాసు విగ్రహాన్ని ఎంపీ బీకే పార్థసారథి సీపీఐ జిల్లా అధ్యక్షుడు జగదీశ్ ఖు శ్రీధర్ తో కలిసి విగ్రహాన్నిఆవిష్కరించారు. అంతక ముందు పట్టణంలోని కొత్తపల్లి క్రాస్ నుండి కనకదాసు విగ్రహం వరకు పెద్ద ఎత్తున జ్యోతుల మోస్తూ ర్యాలీగా వచ్చారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ కురుబ కులస్తులు విద్య, ఉద్యోగం, వ్యాపారం రాజకీయం - అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలన్నారు. కురుబ కులస్తుల చిరకాలంగా ఎదురుచూస్తున్న శ్రీ భక్త కనకదాసు జయంతిని అధికారకంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించడానికి శాశ్వత జీవో కూడావిడుదల చేశామన్నారు. అదేవిధంగా గుడికట్ల పూజారుల గౌరవేతనం ధూప దీప నైవేద్యాలకు ,అందచేయబోతున్నామన్నారు. ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ద్వారా వివరాలు సేకరిస్తున్నామన్నారు.విద్యతోనే కురుబల అభివృద్ధి సాధ్యమని ఐక్యమత్యంతో కురుబలు మెలగాల్సిన అవసరముందన్నారు.కురుబ, సామాజిక వర్గీయుంతా ఒక్కటేనని, వారంతా ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. విద్యతోనే పేదరికం దూరమవుతుందని, అన్ని రంగాల్లోనూ ఉన్నతి సాధ్యమవుతుందని తెలిపారు.అదేవిధంగా సోమందేపల్లి మండల కేంద్రంలో నిర్మించ బోయే కనకదాసు కళ్యాణ మండపం కోసం నా సొంత నిధులతో 10 లక్షల రూపాయలు అందచేస్తానని మంత్రి సవితమ్మ కురుబ సంఘం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని 10వ తరగతిలో ఉత్తీర్ణులైన నిరుపేద కురుబ కుటుంబ కుటుంబాలకు కురుబ సంగం అండగా ఉండటం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకురవ సంఘం నాయకులు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కురుబ కులస్తులు పాల్గొన్నారు....







## అయ్యప్ప ఆలయంలో వైభవంగా సామూహిక లక్ష కుంకుమ పూజ



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 01:** అనపర్తి అయ్యప్ప స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి దుర్గమ్మ వారికి మాఘ పౌర్ణమి సందర్భంగా పడాల వెంకటరెడ్డి (రాజు గురుస్వామి) శ్రీ లక్ష్మీ దుర్గ స్టాప్ ఆధ్వర్యంలో పురోహితులు వరిసలేరు రాందేవ్ శర్మ, ఆలయ అర్చకులు ధనుంజయ శర్మ పర్యవేక్షణలో వ్యాపారవేత్త తేతలి నారాయణరెడ్డి అన్నపూర్ణ దంపతులచే సామూహిక లక్ష కుంకుమ పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు ముందుగా నారాయణరెడ్డి దంపతులచే వినాయక పూజ చేయించి పూజ ప్రారంభించారు ఈ పూజా కార్యక్రమంలో సుమారు 300 మంది ముత్తైదులు పాల్గొన్నారు పూజలో పాల్గొన్నటువంటి భక్తులకు పసుపు కుంకుమ అమ్మవారి ప్రతిమ మొదలగు పూజ సామాగ్రి మరియు పూజ అనంతరం భక్తులకు అల్పాహారం నారాయణరెడ్డి దంపతులు అందించారు ఈ పూజా కార్యక్రమంలో పడాల వెంకటరెడ్డి (వేణు)నల్లమిల్లి సూర్య భాస్కర్ రెడ్డి గురుస్వామి, తుమ్మ సత్తిబాబు,మండ నాగార్జున రెడ్డి, పడాల శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి, తాడి వెంకటరెడ్డి (వాసు)పడాల దను, పడాల దేవి మణికంఠ రెడ్డి శ్రీ లక్ష్మీ దుర్గ స్టాప్ తదితరులు పాల్గొన్నారు

## మండల ప్రజలపై శివుని ఆశీస్సులు ఉండాలి



**రాప్తాడు అంకుశం న్యూస్ ఫిబ్రవరి 1:** మండల ప్రజలపై దేవదేవుడు శివుని ఆశీస్సులు మెండుగా ఉండాలని టిడిపి మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి సతీమణి ధనలక్ష్మి కోరుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానంలో మాఘ పౌర్ణమి సందర్భంగా స్వామివారి శివలింగానికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం నేల స్తంభం వద్ద దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు

## అంబటి ఇంటిపై దాడి ప్రజాస్వామ్యానికి ముప్పు

**- అనంతలో అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్సీపి నిరసన**





**అంకుశం న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 1 :** మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటి పై దాడి ప్రజాస్వామ్యానికి ముప్పు అని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అరాచకాలు పెరిగిపోతున్నాయని దీనిపై తిరుగుబాటు తప్పదని అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ హెచ్చరించారు. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మాజీ మంత్రి వర్యులు అంబటి రాంబాబు గారిపై టీడీపీ వర్గాలు హత్యయత్నానికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తూ స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న డా।। బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు, ప్రజా ప్రతినిధి అనే ఆలోచన లేకుండా వారి ఇంటిపై, కార్యాలయం పై టిడిపి వర్గీయులు ఏకధాటిగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. భారత రాజ్యాంగబద్ధంగా పాలన సాగించాల్సిన కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్నారని, అక్రమ కేసులు, బెదిరిపింపులు చేయిస్తూ ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తూ, డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని, ఈ ధోరణి మానుకుని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి పైన దృష్టి పెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు సాకే చంద్ర మరియు ఇతర నాయకులు, పార్టీ సీనియర్ నాయలు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీ...ఫరీదాబాద్ సూరజ్ ఖండ్ లో అంతర్జాతీయ చేనేత వస్త్రప్రదర్శన ఫెస్టివల్ కు ఆహ్వానం!





**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 1:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఆత్మనిర్భార్ కార్యక్రమంలొ భాగంగా, దేశంలో తయారగు చేనేత మరియు హస్త కళాకారులకోసం ప్రత్యేకంగా ఇంటర్నేషనల్ క్రాఫ్ట్ ఫెస్టివల్ 31-01-2026 నుండి 15-02-2026 వరకు 16 రోజులపాటు నిర్వహిస్తున్నారు. ఈ ఇంటర్నేషనల్ క్రాఫ్ట్ ఫెస్టివల్ నందు దేశ నలుమూలాల నుంచే కాకుండా, ఇతర దేశాలు అయిన కెన్య, ఊగాండ, బ్రెజిల్, శ్రీలంక, బేర్ముడా, కువైట్ మొదలగు దేశాల కళాకారులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కొరకు ధర్మవరం పట్టణానికి చెందిన చేనేత నందు జాతీయ అవార్డు గ్రహీత అయిన జూజారే నాగరాజు కి ప్రత్యేక ఆహ్వానం వచ్చింది. ఇందులో భాగంగా న్యూఢిల్లీ లోని, ఫరీదాబాద్ నందలి సూరజ్ ఖండ్ లొ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఖీవర్అఝుశ్రీ నందు, ధర్మవరం లొ తయారు అవుతున్న పట్టు చీరలు, పట్టు పావడాలు, డ్రెస్ మెటీరియల్, పట్టు పంచలు, పట్టు శాలువాలు, కలంకారి చీరలు మొదలగునవి అమ్మకాలకు ఉంచినట్లు డిజైనర్ నాగరాజు తెలిపారు.

## కల్తీ నెయ్యి మహాపాపమే వైసీపీని పాతాళానికి నెట్టింది



**రాప్తాడు అంకుశం న్యూస్ ఫిబ్రవరి 1:** కల్తీ నెయ్యి మహాపాపమే వైసీపీని పాతాళానికి నెట్టిందని టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి శనివారం రాప్తాడు పండమేరు వెంకటరమణ స్వామి దేవాలయంలో పూజలు చేసి కల్తీ నెయ్యిపై వ్యాఖ్యానించడాన్ని నిరసిస్తూ ఆదివారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ఖండించారు. టీటీడీలో కల్తీ నెయ్యి జరగలేదని వైసీపీ నాయకులు సిబిఐ కోర్టు తేల్చిందని అబద్ధాలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి గురించి అబద్ధాలు మాట్లాడడం వైసీపీకే చెల్లిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సాకే తిరుపాలు, మరూరు గోపాల్, బోయ వెంకటరాముడు, పాలచర్ల ముత్యాలు, సాకే నారాయణస్వామి, మూలింటి బీరన్న, గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిక్కవోలులో సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 01:** బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామం జువ్వలదొడ్డి వద్ద శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవంలో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు, డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు జంగా వీర వెంకట సుబ్బారెడ్డి గారు, జాతర కమిటీ సభ్యులు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటుతో తిరస్కరించినా వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదు.

**- అంబటి రాంబాబుపై నంద్యాల జిల్లా లోని అన్ని పోలీసు స్టేషన్ల లో టీడీపీ నాయకులు కేసులు పెట్టాలి.**

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**


నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**అంకుశం న్యూస్ నంద్యాల ఫిబ్రవరి 1:**అంబటి నీది నోరా పేద దిబ్బనా, సభ్యసమాజం తల దించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై వైసీపీ నాయుకులు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి టీడీపీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజకీయాల్లో స్థాయిని మరిచి, సంస్కారాన్ని వదిలేసి మాట్లాడటం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని ఆదివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించనా వైసీపీ నాయకుల్లో మార్పు రాలేదని, రాష్ట్రంలో వైసీపీ తన పార్టీ నాయకులతో ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయించి శాంతి భద్రతల సమస్య చూపాలనీ చూస్తోందని ఆమె ఆరోపించారు. వైసీపీ నేత అంబటి సీఎం చంద్రబాబుపై చేసిన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి డిమాండ్ చేశారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్లలో వైసీపీ నేత అంబటి రాంబాబుపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేసులు పెట్టాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు.

## పేదలు, మహిళలు, యువతకు ప్రాధాన్యతనిచ్చిన బడ్జెట్

**- విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ వెల్లడి**



**అంకుశం న్యూస్ విజయవాడ ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్2026 దేశ పేదలు, మహిళలు, యువత అభివృద్ధిని కేంద్ర బిందువుగా ఉంచిన సమగ్ర బడ్జెట్ అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా ప్రత్యేక ప్రోత్సాహాలు కల్పించడం ముఖ్య విశేషమని తెలిపారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు వ్యాపార రంగంలో ఎదగాలన్న ఆలోచనకు ఈ బడ్జెట్ బలాన్నిస్తోందన్నారు. ఈ దృక్పథం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటినుంచో చెబుతున్న లక్ష్యాలకు అనుగుణంగా ఉందని చెప్పారు. చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం లభించేలా పలు చర్యలు ప్రకటించారని, ముఖ్యంగా బయో ఔషధాలు, అర్ధవాహక చిప్ తయారీ, కంటైనర్ తయారీ, వస్త్ర యంత్రాల తయారీ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా దేశీయ పరిశ్రమలు బలపడతాయని అన్నారు. అరుదైన భూఖనిజాల వినియోగంపై దక్షిణాది రాష్ట్రాలకు, అందులో ఆంధ్రప్రదేశ్కు అవకాశాలు కల్పించడాన్ని స్వాగతించారు. చెన్నైహైదరాబాద్, హైదరాబాద్బెంగళూరు వేగ రైలు మార్గాల ప్రణాళిక వల్ల ఆంధ్రప్రదేశ్కు కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మెగా వస్త్ర పార్కులు, ఖాదీచేనేత అభివృద్ధి, క్రీడా సామగ్రి తయారీ యూనిట్ల ఏర్పాటు వంటి నిర్ణయాలు ఉపాధి అవకాశాలను విస్తృతం చేస్తాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్న వికసిత్ భారత్2047 దిశగా ఈ బడ్జెట్ బలమైన అడుగని, భారత్ను ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ఇది ఉపయుక్తమవుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## అంబటి బహిరంగ క్షమాపణలు చెప్పాలి

**- బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి**



**పోరుమామిళ్ల, ఫిబ్రవరి 01(అంకుశం పత్రిక):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలను బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు. గతంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి స్థాయిని మరచి సభ్య సమాజం తలదించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రిని బూతులు తిట్టడం అత్యంత బాధాకరమన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విభేదాలు సహజమేనని, అలాగని వ్యక్తిగత దూషణలకు వెళ్లడం రాజకీయ సంస్కృతికి మచ్చగా మారుతుందన్నారు. వైకాపా నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకొనేందుకు, ప్రజల దృష్టి మరల్చేందుకు ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. అంబటి రాంబాబు తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని రవీంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

# వైసిపి పార్టీ పట్ల నిబద్ధతతో పని చేసేవారికే కమిటీలలో ప్రాధాన్యత ఉంటుంది.

- వైఎస్సార్సీపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్

**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 1:** . ధర్మవరం పట్టణంలోని 9వ వార్డు లింగిశెట్టిపాలెం వీధిలో చందమూరు నారాయణరెడ్డి, బ్రహ్మయ్య, చాంద్ భాషా, ఖాదర్ వలీ అధ్యక్షతన వైఎస్ఆర్సిపి పార్టీ సంస్థాగత నిర్మాణంలో బాగంగా పార్టీ కోర్ కమిటీతో పాటు వివిధ అనుబంధ విభాగాలలో నియామకం చేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశలో భాగంగానే సచివాలయాల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వైఎస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు



అందాయన్నారు. అదే విధంగా ధర్మవరం పట్టణంలో సైతం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధితో పాటు ప్రజల ముంగిటకే సంక్షేమాన్ని తీసుకెళ్లారన్నారు. నేడు కూటమి పాలనలో అందుకు భిన్నంగా ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందకపోగా అభివృద్ధి పూర్తిగా విస్మరించారన్నారు. వైఎస్సార్సీపీ పార్టీ లో విభాగాలైన యువజన, విద్యార్థ మహిళ. వైనార్టీ, బీపీ, ఎస్సీ, ఎస్టి, ట్రేడ్ యూనియన్ సోషల్ మీడియా కమిటీలను గడువులోగా నియమించుకోవాలన్నారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసేవాళ్లను గుర్తించి కమిటీల్లోకి తీసుకోవాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తించి అందం సమన్వయం, భాగస్వామ్యంతో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్ చందమూరు నారాయణరెడ్డి, బ్రహ్మయ్య, చాంద్ బాషా, ఖాదరవల్లి, చుక్కలూరు రమేష్, జెన్నే సూరి, తిమ్మన్న, అశోక్, దాము, గోవిందు, చందు వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో చంద్రబాబు దుర్మార్గ పాలన

- తక్షణం కేంద్రం, గవర్నర్ జోక్యం చేసుకోవాలి
- ఆంధ్రప్రదేశ్‌లో గాడితప్పిన లా అండ్ ఆర్డర్
- లడ్డూ విషయంలో వాస్తవాలు బహిర్గతమవడంతో ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అంకుశం న్యూస్ గుంతకల్, ఫిబ్రవరి 1 :** రాష్ట్రంలో చంద్రబాబు దుర్మార్గపు పాలన పరాకాష్టకు చేరిందని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఆదివారం గుంతకల్లులో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ సభ్యులు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి (సమన్వయం) వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు బోయ తిప్పేస్వామి, హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ గూండాలు హత్యాయత్నం చేయడాన్ని అనంత వెంకటరామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలకు తావు ఇవ్వకూడదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం





అధికారంలోకి వచ్చాక హిందువుల విశ్వాసాలను మంటగలుపుతున్నారని మండిపడ్డారు. పవిత్రమైన తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారని సీఎం హోదాలో చంద్రబాబే దుష్ప్రచారం చేశారన్నారు. తాజాగా సీబీఐ సిట్ నివేదికలో జంతువుల కొవ్వు లేదని వెల్లడైందన్నారు. నిజాలు బయటకు రావడంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి నాయకులు ఫ్రస్టేషన్‌లోకి వెళ్లిపోయారని తెలిపారు. పైగా వాస్తవాలను పక్కదోవ పట్టిస్తూ ఫ్లెక్సీలు వేసి మరోసారి అసత్య ప్రచారాలకు దిగారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కించపరిచేలా పోస్టర్లు వేయించారని మండిపడ్డారు. ఫ్లెక్సీలను తొలగించడానికి వెళితే పోలీసుల ముందే మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ గూండాలు హత్యాయత్నం చేశారని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని, పోలీస్ వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు. ఇటీవల హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై కూడా టీడీపీ గూండాలు దాడి చేశారని, మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనిపై కూడా దాడికి పాల్పడ్డారని గుర్తు చేశారు. తిరుమల లడ్డూ విషయంలో ఫిర్యాదు చేయడాని వెళితే మాజీ హోంమంత్రి సుచరితను కూడా పోలీస్ కార్యాలయంలోకి అనుమతించలేదని చెప్పారు. రాష్ట్ర డీజీపీ బంట్రోతుగా మారిపోయారని విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలపై తక్షణం కేంద్రం స్పందించాలని, గవర్నర్ జోక్యం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు ఎంతవరకైనా వెళ్తామని.. దౌర్జన్యాలకు ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. కూటమి కార్యకర్తలను చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు కంట్రోల్‌లో పెట్టుకోవాలని సూచించారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

# వీర ఓబులమ్మ అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే పరిటాల సునీత


- ఎమ్మెల్యే సునీత సహకారంతో ఆలయ అభివృద్ధి
- అమ్మవారి ఆశీస్సులు రాప్తాడు ప్రజలపై ఉండాలని ఆకాంక్ష

**అంకుశం న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 1:** యాదవుల ఆరాధ్య దైవం శ్రీ వీర ఓబులమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాప్తాడు నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని.. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకాంక్షించారు. రాప్తాడు మండలం బుక్కచెర్ల గ్రామ సమీపంలో కొలువైవున్న వీర ఓబులమ్మ అమ్మవారికి ప్రతి ఏటా మాఘ శుద్ధ పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా ఆదివారం జరిగిన పౌర్ణమి వేడుకలకు ఎమ్మెల్యే పరిటాల సునీతను యాదవులు, గ్రామస్థులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆదివారం సాయంత్రం ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు, ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ గుడికాపులు ఎమ్మెల్యే సునీతకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇక్కడ ప్రతివారం పూజలతో పాటు ప్రతి



పౌర్ణమి రోజు రాత్రి మొత్తం జాగరణ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ దేవస్థానం పరిధిలో జిల్లావ్యాప్తంగా 600 కుటుంబాల వారు కాపులుగా ఉండటం విశేషం. గతంలో సౌకర్యాలకు దూరంగా ఉన్న ఆలయాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్టు నిర్వాహకులు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎలాంటి రహదారి సౌకర్యం లేని సమయంలో దేవస్థానానికి 10లక్షల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. బుక్కచెర్ల గ్రామం నుంచి సుమారు మూడు కిలోమీటర్లు మట్టి రోడ్డును వేసినట్టు చెప్పారు. ఆలయ అభివృద్ధికి మరింత సహకారం





అందిస్తామని తెలిపారు. ఆ అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు...

# అనంతలో ఫిబ్రవరి 2వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్

**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 31 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని కలెక్టరేట్లో ఫిబ్రవరి 2రెండవ తారీఖున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనిమీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

- అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 02వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ : ఫిబ్రవరి 02వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్




అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆసక్తికరం గా కేంద్ర బడ్జెట్ !

- ధర్మవరం బీజేపీ హర్షం





**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 1:** ఈ రోజు ధర్మవరం పట్టణ బీజేపీ కార్యాలయం నందు కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించటం జరిగినది. తదుపరి పట్టణ అధ్యక్షుడు జింకా చంద్రశేఖర్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు అనీల్ మాట్లాడుతూ బడ్జెట్ 2026-2027 సాధారణ బడ్జెట్ కాదు వికసితభారత్ బడ్జెట్ అని,ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోలి వరుసగా తొమ్మిదవ సారి దేశ బడ్జెట్ పార్లమెంట్లో ప్రవేశపెట్టి ప్రపంచంలోనే అరుదైన రికార్డులు సాధించిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీ నిర్మల సీతారామన్ గారికిలి భారతదేశ ప్రజల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు రాష్ట్ర వైద్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ గారికి ధర్మవరం బీజేపీ తరుపున అభినందనలు తెలియజేసారు. ఈ బడ్జెట్ దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే బడ్జెట్ ప్రత్యేకంగా గ్రామీణ భారతాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గారు బడ్జెట్ 2026 లో మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్ పేరుతో సరికొత్త పథకాన్ని ప్రకటించారు ఖాదీ చేనేత మరియు హస్తకల రంగానికి పూర్వవైభవం తీసుకురావడమే ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశం. ఈ పథకం ద్వారా గ్రామీణ పరిశ్రమలు నేత కార్మికులు మరియు యువత ప్రపంచ స్థాయి మార్కెట్లలో అనుసంధానం చేస్తారు శిక్షణ నైపుణ్యం పెంపొందించడం మరియు ఉత్పత్తులను నాణ్యతను మెరుగుపరచడం వంటి అంశాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించనుంది ముఖ్యంగా ఒక జిల్లా ఒక ఉత్పత్తి ఓ డి ఓ పి కార్యక్రమానికి ఇది మరింత ఊతాన్ని ఇస్తుంది. కేంద్ర బడ్జెట్లో వస్త్ర రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఐదు అంచెలు వ్యూహాన్ని ప్రకటించింది. 1) జాతీయ ఫైబర్ పథకం: పట్టు ఉన్ని జనపనార వంటి సహజ ఫైబర్లతో పాటు ఆధునిక ఇండస్ట్రియల్ ఫైబర్ల ఉత్పత్తిలో భారత్ను సమృద్ధిగా మార్చడం. 2) వస్త్ర విస్తరణ & ఉపాధి: పాత క్లస్టర్ల ఆధునీకరణ కొత్త యంత్రాల కొనుగోలుకు ఆర్థిక సాయం మరియు నాణ్యత పరీక్ష కేంద్రాల ఏర్పాటు. 3) జాతీయ చేనేత హస్తకళ కార్యక్రమం (చీఎన్హా ): పాత పథకాలు అన్నింటిని ఏకీకృతం చేసి నేత కార్మికులకు నేరుగా లబ్ధి చేకూర్చడం. 4) గ్లోబల్ బ్రాండింగ్: భారత హస్తకళనకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా బ్రాండింగ్ మద్దతు అందించడం. 5)మీవీజు బలోపేతం: చిన్న మధ్య తరహా వస్త్ర పరిశ్రమలకు ఎగుమతి సామర్థ్యాన్ని పెంచేలా ప్రోత్సాహకాలు. ఈ పథకం కేవలం వస్త్ర ఉత్పత్తి కే పరిమితం కాకుండా గ్రామీణ యువతకు నూతన సాంకేతికతలో శిక్షణ ఇచ్చి వారికి స్థానికంగానే ఉపాధి కల్పించనుంది. పర్యావరణ హితమైన ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్లో ఉన్న డిమాండ్ ను అందిపుచ్చుకోవడానికి ఇది ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుంది. అంతే కాక ఆంధ్రప్రదేశ్ అమరావతి అభివృద్ధి కొరకు(ఏ డి బి నిధులు) 1128.19 వేల కోట్లు కేటాయించడం జరిగినది. అమరావతి పట్టణ అభివృద్ధి కొరకు (ఐ బి ఆర్ డి నిధులు) 432.09 కేటాయించడం జరిగినది.

ఏపీ గ్రామీణ రహదారుల కొరకు 500.99 కోట్లు.

ఏపీలో పట్టణ తాగు,మురుగునీటి పారుదల నిర్వహణకు 800 కోట్లు.

ఏపీలో ప్రకృతి వ్యవసాయానికి 150.32 కోట్లు.

ఏపీలో రహదారులు, వంతెనలు పునర్నిర్మానం కొరకు 350 కోట్లు.

ప్రత్యేకంగా ఏడు హై స్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయడం

ముంబై-పూణే, పూణే-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు, ఢిల్లీ-వారణాసి, వారణాసి-సిలిగురి.

సబ్కా సాత్ సబ్కా వికాస్ లక్ష్యసాధన కోసం ఇండస్ట్రియల్ కారిడార్లను పెంచడం, ప్రత్యేకంగా ఎడ్యుకేషనల్ కారిడార్లను ఏర్పాటు చేయడం తద్వారా క్వాలిటీ ఎంప్లాయిస్ ని దేశానికి ఇవ్వాలన్న లక్ష్యం,ఐటీ మరియు డేటా రంగానికి వికసిద్భారత్ దిశగా బడ్జెట్లో కేటాయించడం జరిగినది, మీవీజు ల ఛాంపియన్ సృష్టికోసం ప్రత్యేకంగా 10000 కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగినది ఇలా చెప్పుకుంటూ పోతే అనేక గొప్ప గొప్ప అంశాలు ఈనాటి బడ్జెట్లో ఉన్నాయి వాటన్నిటిని ఈ దేశ ప్రజలు ఆహ్వానిస్తున్నారు ఈ సందర్భంగా లిమన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ లి నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని అన్ని రాష్ట్రాల్లో ప్రజలు ఆదరిస్తున్నారు ఈ సందర్భంగా దేశ ప్రజల తరఫున వికసితభారత్ బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు మరియు మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నబి రసూల్ , జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మహాలక్ష్మి, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ఓంప్రకాష్ గౌడ్, మధు బాబు, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు మహేష్ ప్రజాపతి, మైనార్టీ పట్టణ అధ్యక్షులు శెక్షావలి, పట్టణ ప్రధాన కార్యదర్శులు శంకర చంద్రశేఖర్, జింకా ప్రవీణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు చంద్రమౌళి, గూడూరు నారాయణస్వామి మహిళా మహిళలు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఈనెల 2న జిల్లాలోని కలెక్టరేట్‌లో "రెవెన్యూ క్లినిక్స్" ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్




**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి ఫిబ్రవరి 1:** శ్రీ సత్యసాయి జిల్లాలోఈనెల 2న సోమవారం జిల్లా నందలి కలెక్టరేట్‌లో "రెవెన్యూ క్లినిక్స్" కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి, భూమి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ శనివారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పుట్టపర్తి, పెనుకొండ, ధర్మవరం, కదిరి మరియు మడకశిర డివిజన్లకు చెందిన అధికారులు కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తారు. ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను స్వీకరించి, అక్కడికక్కడే పరిష్కరించేలా ఈ కార్యక్రమం చేపట్టబడుతుంది." ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూములు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే వివిధ భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.